మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
గురువారం, నవంబర్ 23, 2023 పేజీలు :



# యూపీఏ దిగిపోయే సమయంలో
# గ్యాస్ రూ.414, డీజిల్ 55, పెట్రోల్ 71

- సామాన్య మానవుని నడ్డి విరచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది పూర్వ వైభవం తెస్తుంది
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 22, మనం న్యూస్ : ప్రజాదీవెన యాత్రలో భాగంగా బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ 30 వ డివిజన్ లో వడ్డెర కాలని పోచమ్మ గుడి నుండి ప్రారంభించి శ్రీనివాస కాలని హనుమాన్ టెంపుల్, శ్రీనివాస కాలని చర్చి, హయగ్రీవ చారి వాటర్ ట్యాంక్, అంబేద్కర్ నగర్ జనత హాస్పిటల్ వరకు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ అదాని అంబానీలకు కట్టబడుతున్నది ఈ బిజెపి, గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్ట్ లు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మేస్తున్నాయి, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. యూపీఏ 2 ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేశారు. యూపీఏ దిగిపోయే సమయంలో గ్యాస్ 414, డీజిల్ 55, పెట్రోల్ 71 రూపాయలకు అందుబాటులో ఉంది. చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా ప్రతి రోజు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య మానవుని నడ్డి విరిచిన ఘనత బిజేపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ అధికారం లోకీ వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిర్వీర్యం చేసింది, అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్య





పెట్టింది బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణా వస్తే ప్రజల బతుకులు మారుతా యని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ చేసింది ఏమి లేదు. పోరాడి

-మిగతా 2లో

# స్టేషన్ ఘన్‌పూర్‌లో
# గెలుపు నాదే - ప్రభుత్వం కాంగ్రెస్‌దే

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి**
**సింగపురం ఇందిర**

రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ : రఘునాథ్‌పల్లి మండల పరిధిలోని లక్ష్మితండా లో రచ్చబండ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని, త్రాగునీరు కానీ, ఇండ్లు గాని ఇలాంటి లేవు, గ్రామపంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కెసిఆర్ కొత్తగా జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం, రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించలేనటువంటి



దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన, 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3 లక్షల ఇస్తానని మాయమాటలు చెప్పుకుం టూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ సంవత్సరాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలేనటువంటి పరిస్థితి లో ఈ ప్రభుత్వం ఉందని, డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళు కాంగ్రెస్



పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళం దరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపు నివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,

-మిగతా 2లో

# గిరిజన సమన్వయ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి

- పెద్ద ఎత్తున హాజరైన గిరిజన ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు..
- కార్యక్రమంలో సాంస్కృతిక నృత్యాలు, పాటలతో అలరించిన జానపద కళాకారులు



పాలకుర్తి/తొర్రూర్, నవంబరు 22, మనం న్యూస్ : తొర్రూరు పట్టణ కేంద్రంలో గిరిజన సమన్వయ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గిరిజనులను ఉద్దేశించి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుమాట్లాడుతూ కేసీఆర్‌కు ముందు తండాల పరిస్థితి ఏందీ..? ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేయాలని, ఆనాడు తాగునీళ్ల కోసం ఎంత కష్టపడ్డారో చూడాలన్నారు. ఇవాళ తాగునీటి కష్టాలు లేవని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి మంచి నీళు ఇస్తున్నామన్నారు, 2009 లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని పెట్టిందని మరి చేసిందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని తాండలను గ్రామ పంచాయతీలు చేశారన్నారు. విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు, రిజర్వేషన్లతో ఎంతో మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారన్నారు మళ్లీ కేసీఆర్ వస్తే గిరిజనబంధు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు కొత్తవి కట్టుకుంటున్నామని, అలాగేఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్‌కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.400 ఇస్తామన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ఒక్కవైపు ఉంటే.. మాట తప్పని కేసీఆర్ ఒకవైపు ఉన్నారన్నారు. మీరంతా సేవాలాల్, కొమరం భీం వారసులని అందరూ సరైన ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి వల్లనే పాలకుర్తి నియోజకవర్గంలో భూముల రేట్లు అధికంగా పెరిగాయని అదేవిధంగా పాలకుర్తినియోజకవర్గం

-మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక
# ఆరు గ్యారెంటీ స్కీములు అమలు

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి



పాలకుర్తి/దేవరుప్పుల, నవంబర్ 22, మనం న్యూస్ : గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సీ యశస్విని రెడ్డి కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం, గొల్లపల్లి, మన్ పహాడ్ గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినీ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో, 15 సంవత్సరాల దయాకర్ రావు పాలనలో దోచుకున్నారు తప్పితే ప్రజలకు చేసింది ఏమీ లేదు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కేవలం

-మిగతా 2లో

## సింగపురం ఇందిరకు ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** రఘునాథపల్లి మండల కేంద్రంలోనీ ఖిలాశపుర్ గ్రామంలో డప్పు వాయిద్యాలతో, బోనాలతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతు ఈ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, కొత్తగా ఇల్లు కట్టీయాలినీ, బొమ్మకురు నుండి ఈ గ్రామానికి కాలువ నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు నిర్మించలేదన్నారు. అనంతరం కార్యక్రమాలు ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మట్లుడుతూ ఈనాడు తెలంగాణలో ఈ ఎన్నికలు ఆత్మ గౌరవానికి ఆత్మవంచనకు మధ్య జరుగుతున్న యుద్ధం రెండుసార్లు కేసీఆర్ మోసపూరి మాటలు నమ్మి ప్రజలు పట్టం కట్టిన కూడా ఆ ప్రజలకు ఒరిగే పెట్టింది ఏమీ లేదు నీళ్లు అని పేరు చెప్పి లక్షల కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడు సంవత్సరాలలోనే కను మార్గమే అయిపోయే పరిస్థితి ఏర్పడినది ఇక నియామకాలు ఎలాంటి నోటిఫికేషన్ వచ్చినా అందులో పేపర్ లీకేజీలు, సరైన సమయంలో నోటిఫికేషన్ వేయక ఉద్యోగాలు వస్తే ఆశతో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న దుస్థితి ఈ తెలంగాణలోని నిరుద్యోగులది, నిధులు : ఈ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులకు నిధులు కేటాయించలేక బిక్షటన చేసినటువంటి దుస్థితిని కూడా చూశాము యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పి ఒకదాఫా చేసి మిగతా మూడుసార్లు మొండి చెయ్యి చూపిన ఘనత కేసీఆర్ ది. దళిత బంధు పేరు చెప్పి అందరి దళితుల కుటుంబాల్లో దీపాలు నింపుతానని చెప్పి కేవలం కమిషన్లు తీసుకొని అందులో ఊరికి ఒకరికో ఇద్దరికో మాత్రమే దళిత బంధించి మిగతావారిని మోసం చేసిన కేసీఆర్ ఇక్కడ అభ్యర్థి కడియం శ్రీహరి కి టికెట్ ఎలా వచ్చిందో మీ అందరికీ తెలిసిన విషయమే. కడియం శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉండి కూడా డిగ్రీ కాలేజీ కూడా తీసుకురానీ దుస్థితిలో ఉన్నటువంటి అభ్యర్థినీ గెలిపించుకుంటారా లేక మీయొక్క ఉజ్వల భవిష్యత్తు కోసమే పరితపించే ఇందిరక్కని గెలిపించుకుంటారా అనేది నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కెసిఆర్ మూడోసారి అధికారులకు వస్తే తెల్ల రేషన్ కార్డులను కూడా ఎత్తివేసి మీకు రావాల్సినటువంటి గ్యాస్ సబ్సిడీ గాని ఎరువులపై సబ్సిడీ ఎత్తివేసే కుట్ర చేస్తున్నాడు చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరారు.

## సీనియర్ పాత్రికేయుని భార్య మృతి



**పాలకుర్తి, నవంబరు 22, మనం న్యూస్ :** మండలంలోని దర్దెపెల్లి గ్రామానికి చెందిన జలగం రాము భార్య జయలక్ష్మి మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందినది. బుధవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్ రావు వారి స్వగ్రాములో పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోద్యాన్ని కల్పించారు. వారితో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమన్వయ ఆత్మీయ...

**మొదటి పేజీ తరువాయి....**నలు వైపులా త్రాగు నీరు, సాగునీరు కొరత లేదంటే అది దయాకర్ రావు కృషి వల్లే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు మధ్యలో వచ్చి మధ్యలోనే వెళ్లిపోతారని, వాళ్ళు కూడా ఈ మధ్య జై కెసీఆర్ అనే అంటున్నారని ఆమె అన్నారు. కాబట్టి నేనున్నా అంటూ మీ ముందుకు వచ్చి సాయం చేసే మీ దయన్నను మళ్ళీ భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్, రాజేష్ నాయక్, కాలు నాయక్, నెహ్రూ నాయక్, సరస్వతి, బుల్లి, జాటోత్ ప్రవీణ్, నాయక్ సంతోష్ నాయక్, సురేష్ నాయక్, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# యూపీఏ దిగిపోయే సమయంలో...

**మొదటి పేజీ తరువాయి....** సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా చేసిందని గొప్పలు చెప్పుకున్న ఈ ప్రభుత్వం మరి ధనిక రాష్ట్రంగా ఉన్న ఈ తెలంగాణలో డెవలప్ మెంట్ నేడు ఏసిడి చార్జీల పేరిట వసూలు చేస్తూ ప్రజలపై భారమెందుకు మోపారు ? తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇంత వరకు డిఎస్సి లేదు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు, ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్, ఐటి మంత్రి కేటీఆర్ లు వరంగల్ పర్యటన సందర్భాలలో అనేక ఉచిత హామీలిచ్చరు వాటికే మొక్షంలేదు నగరంలో అనేక చోట్ల వేసిన శిలాఫలకాలై ఇప్పటికీ అసంపూర్తిగా దర్శనం ఇస్తున్నాయి.కేంద్రం నుండి సంవత్సరం నికి 300 కోట్లు నిధులు వస్తాయి, అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయించి వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నా కేసీఆర్ మాటలు నీటి మూటలుగానే ఉన్నాయి. 3 ప్రాజెక్ట్ ల క్రింద సెలెక్ట్ అయిన వరంగల్ నగరం ఇంకా ఎందుకు అభివృద్ధి చెందలేదు. నిధులు ఉన్న కూడా నిధులను వినియోగించుకొని దద్దమ్మలు ఈ టిఆర్ఎస్ నాయకులు, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్. అక్కడ మోడీ ఇక్కడ కేడి.. ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నారు..మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలంటే మనం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమలో డివిజన్ అద్యక్షుడు వల్లపు రమేష్ టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, రావుల సదానందం, బొంత సారంగం, ప్రొఫెసర్ పాపిరెడ్డి, సేవాదళ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో...

**మొదటి పేజీ తరువాయి....** అనుబంద సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**రఘునాథపల్లి, :** రఘునాథపల్లి మండల పరిధిలోని ఫతేశపుర్ గ్రామంలొ రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు ఇండ్లు కట్టీయలేదని, రైతు రుణమాఫీ ఇంకా కాలేదని 30 గుంటలు, ఎకరం, రెండెకరాలు ఉన్న రైతుల పరిస్థితి మరి అధ్వానంగా ఉంది అని గ్రామానికి రోడ్లు నిర్మించాలని, పక్కా ఇండ్లు కట్టీయాలని విద్యార్థుల కోసం గ్రంథాలయం, బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగినది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచినా ఒక్క రైతుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలా లేదు, కొత్తగా రుణాలు లేవు, పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో చెల్లించి వారి జీవితాలకు ఒక అర్థం చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది, 108 అంబులెన్స్ సర్వీసులు ప్రారంభించింది కూడా ఆనాడు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు తప్పకుండా సాగునీరు ఈ గ్రామానికి అందేలా చూస్తానని ఈ గ్రామానికి మెయిన్ రోడ్డు తప్పకుండా వేస్తానని అని అన్ని హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాలు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారెంటీ స్కీములు అమలు

**మొదటి పేజీ తరువాయి....**కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయింది. 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసుకుంటే, ఏ ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించలేని నీచులు బిఆర్ఎస్ నాయకులు. 15 సంవత్సరాలుగా దయాకర్ రావు భూకబ్జాలకు, అవినీతికి పాల్పడ్డాడు తప్పితే పాలకుర్తి నియోజకవర్గం చేసింది శూన్యం. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి 9 సంవత్సరాలలో చేయని అభివృద్ధి అయిదు సంవత్సరాలలో చేసి చూపిస్తా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులందరికీ ఏకకాలంలో రైతు రుణమాఫీతోపాటు, ఆరు గ్యారెంటీ కార్డులను వెంటనే అమలు చేస్తాం. ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి కాబట్టి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికులు లాగా పనిచేయండి రాబోయే వారం రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు నేను మీకోసం కష్టపడతానన్నారు.

## పాలకుర్తిలో హస్తం జోరులో కాళీ అవుతున్న బిఆర్ఎస్ కారు



**పాలకుర్తి, నవంబరు 22, మనం న్యూస్ :** మండలంలోని కాంగ్రెస్ పార్టీ హస్తం జోరులో కాళీ అవుతున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ భూమా రంగయ్య ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ నాయకులు పాలకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ అంగిడి అంజమ్మ ఎల్లయ్య, అనుముల జగన్ రావు ఆధ్వర్యంలో పదిమంది నాయకులు మల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ ఉప సర్పంచ్ తంగళ్ళపల్లి యాకయ్య, వార్డు సభ్యులు సుధాకర్, మాజీ వార్డు సభ్యులు బెల్లపురి యాకన్న ఆధ్వర్యంలో 20 మంది బిఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ కుటుంబ పాలనలో ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రజలకు మాయ మాటలు చెప్పి రాచరిక పాలన కొనసాగించారని, కెసిఆర్ ఆస్తులు సంపాదించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గారెంటీల పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులు మాట తప్పని తెలిపారు.

## వొడితల సతీష్ బాబుకు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాన్ని అందించండి



**భీమదేవరపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీష్ బాబు శాసనసభ్యునిగా హ్యాట్రిక్ విజయాన్ని అందించి కెసిఆర్ ను హట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సతీష్ బాబు కెసిఆర్ కి పెద్దకొడుకు లాంటివాడని ఈసారి ఆయనకు విజయాన్ని అందిస్తే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీటిని అందించే బాధ్యత తీసుకుంటాడని అంతేకాకుండా గత తొమ్మిది సంవత్సరాలలో 9,075 కోట్లు అభివృద్ధి చేశాడని కరపత్రాన్ని కూడా ముద్రించి తన చిత్తశుద్ధిని చాటుకున్నాడని పొన్నం ప్రభాకర్ లాంటి వారి మాటలు నమ్మవద్దని కరీంనగర్ లో చెల్లని రూపాయి హుస్నాబాద్ లో ఎలా చెల్లుతుందని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్, సైదాపూర్ మండలాల నుంచి విరివిగా కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వోడితల సతీష్ బాబు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, వోడితల ఇంద్రనీల్, హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, ప్రచార కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## నేను గెలవడానికి చల్లా ధర్మారెడ్డియే కారకుడు అవుతాడు

### -సి.పి.ఐతో సభలో రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు




**పరకాల, మనం న్యూస్ :** పరకాల నేను గెలవడానికి చల్లా ధర్మారెడ్డియే కారకుడు అవుతాడని రేవూరి ప్రకాశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం నిర్వహించిన సీపీఐ సభలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అవినీతి పెరిగిపోవడంతోనే ప్రజలు నన్ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.స్నేహం పేరుతో సి.పి.ఐని కేసీఆర్ దారుణంగా మోసం చేశాడని అన్నారు.సి.పి.ఐ డిమాండ్లను నెరవేర్చడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తానని చెప్పారు.కేసీఆర్ గతంలో తనతో కలిసి పని చేయాలని అడిగితే ఒప్పుకోలేదు.కేసీఆర్ నైజం ఏమిటో అప్పట్లోనే నాకు అర్థమైంది అక్కడ కేసీఆర్ ను గద్దె దింపాలి-ఇక్కడ ధర్మారెడ్డిని కలిసికట్టుగా ఓడించాలని అన్నారు.

## కాంగ్రెస్ గూటికి దేవరుప్పుల మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో దేవరుప్పుల మండలం, దేవరుప్పుల గ్రామం పులిగిల్ల వెంకన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనయర్ నాయకులు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తోటకూరి పాండుకృష్ణ, పులిగిల్ల ఎల్లయ్య, ఆర్ఎంపి రాసాల ఐలయ్య, రాసాల మల్లయ్య, ఆదర్శ రైతు జక్కుల సోమయ్య, తోటకూరి రవీందర్, వేల్పుల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తోటకూరి రమేష్. నీలారపు చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పోరేటర్ రావుల సదానందం



**కాజీపేట, నవంబర్ 22, మనం న్యూస్ :** కాజీపేట కు చెందిన మాజీ కార్పొరేటర్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు రావుల సదానందం, అతని అనుచరులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో చేరారు. కాజీపేటలో వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ శోభ రాణి సాదరంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పోరేటర్ సుంచు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్ రోజులు వస్తాయి- జనం బతుకులు బాగుపడతాయి

**-మాయ మాటల కేసీఆర్ తెలంగాణకు చేసిందేమీ లేదు**
**-అసమర్థ నాయకులను ఇంటికి పంపాలి సమర్థులకే పట్టం కట్టాలి**
**-రాబోయే ఎన్నికల్లో నిలిచేది కాంగ్రెస్- గెలిచేది కాంగ్రెస్**
**-కాంగ్రెస్ ను గెలిపిద్దాం- అభివృద్ధిని ఆహ్వానిద్దాం**
**-ఇంటింటి ప్రచారంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి వ్యాఖ్యలు**



**పరకాల, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటమే ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు చేపట్టిన ఇంటింటి ప్రచార యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. కామారెడ్డిపల్లిలో చేపట్టిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. అలియాబాద్, పోచారం, వెల్లంపల్లిలో కొనసాగిన ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికి అభినందించారు. మహిళలు మంగళ హారతులతో దీవించారు. యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతకు మద్దతుగా తరలివచ్చారు. కెసిఆర్ సర్కార్ చేతకానితనాన్ని గురించి రేవూరి గారు మాట్లాడుతుంటే జనం చప్పట్లు కొట్టి అభినందించారు. ఇన్నేళ్లకు ఓ దమ్మున్న నాయకుడు వచ్చాడని ఆనందించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బీఆర్ఎస్ పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. చల్లా ధర్మారెడ్డి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పట్టుదలగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. రూ 500కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండిన చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటి, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సబ్సిడీపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు. నిజమైన అభివృద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టి.పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారికి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యతను తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుంది






**-నియోజకవర్గంలో 1000 గృహాలు మంజూరు ఇస్తా**
**-మండలానికి ఒక కమ్యూనిటీ హాల్**
**-లక్ష మంది కేటీఆర్ తో సభ నిర్వహిస్తాం**
**-స్టేషన్ ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి హామీ**

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 22, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తప్పకుండా భవాని నిర్మాణ రంగా కార్మికులను ఆదుకుంటామని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 1000 గృహాలను కార్మికులకు కేటాయిస్తామని. ప్రతి మండలంలో ఒక కమిటీ హాల్ నిర్మిస్తామని. రాష్ట్రంలో ఒక లక్ష మందితో సభ నిర్వహించి ఆ సభకు తప్పకుండా కేటీఆర్ ను ఆహ్వానించి మీ కోరికను నెరవేరుస్తామని స్టేషన్ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్లో ఏర్పాటుచేసిన భవన నిర్మాణ రంగ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులను సభకు హాజరుపరిచారు ఈ సభకు జిల్లా అధ్యక్షులు తాటికొండ మధు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుర్తింపు ఇచ్చామని ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఒక లక్షా 30.000 రూపాయలు సాధారణ భీమా కలిగించామని ఆ కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఆరు లక్షల 30 వేల రూపాయలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక సంఘటితంగా పోరాటాలు చేస్తున్న భవన నిర్మాణ రంగ కార్మిక సంగం ప్రతిష్టత కోసం ఎంతో పని చేస్తున్నదని రాష్ట్ర అధ్యక్షులు కామాల్ల ఐలయ్య నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులు ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే పూర్తిస్థాయిలో ఐడి కార్డులు ఇస్తామని దూర గ్రామాలకు వెళ్లాలంటే సైకిల్ మోటార్లు అందిస్తామని అదేవిధంగా నియోజకవర్గంలో ఒక వెయ్యి ఇండ్లను వారికి దశలవారీగా మంజూరు చేయించి కట్టుకునే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రతి మండలానికి ఒక కమ్యూనిటీ హాల్లో కూడా అందిస్తామని వారు తెలిపారు.సంగం రాష్ట్ర అధ్యక్షుడు ఐలయ్య కోరినట్టుగా ఎన్నికల తర్వాత ఒక లక్ష మందితో సభ ఏర్పాటు చేసి కేటీ రామారావును పిలిపిస్తామని మీ కోరిక నెరవేస్తామని అన్నారు పార్టీలకతీతంగా ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఎల్లప్పుడూ మీ మధ్యలో ఉంటానని మీ తోడుకునీడగా ఉంటానని ఎమ్మెల్యేగా గెలిపించండి రాష్ట్రస్థాయిలో ప్రతినిధిగా ఉంటానని వారన్నారు. నాయకులు నరేందర్ రెడ్డి రాంబాబు, బెలిదే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ లతోపాటు ఏడు మండలాలకు చెందిన నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు వివిధ గ్రామాలకు చెందిన తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కడియం శ్రీహరిని ఘనంగా సన్మానించారు.



## ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న మహిళను కాపాడిన పోలీస్ కానిస్టేబుల్



**వరంగల్, నవంబర్ 22, మనం న్యూస్ :** హాసన్‌పర్తి మండల కేంద్రంలోని చెరువులో ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఓ వివాహిత మహిళను హసన్‌పర్తి బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ బుధవారం రక్షించాడు. వివరాల్లోకి వెళితే హనుమకొండ నయీమ్ నగర్ ప్రాంతానికి చెందిన ఓ వివాహ మహిళ ఆర్థిక ఇబ్బందుల కారణంగా భర్తతో గొడవపడి బుధవారం ఉదయం హాసన్‌పర్తి మండల కేంద్రంలోని చెరువు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సమయంలో ఇన్స్పెక్టర్ గోపి కి సమాచారం రావడంతో ఇన్స్పెక్టర్ అందించిన సమాచారం మేరకు అక్కడే విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్టు కానిస్టేబుల్ రత్నాకర్ తక్షణమే స్పందించి చెరువులో దూకేందుకు సిద్ధపడుతున్న సదరు వివాహ మహిళను కానిస్టేబుల్ రక్షించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. అనంతరం కానిస్టేబుల్ సదరు మహిళకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తకు అప్పగించాడు. మహిళను రక్షించిన పోలీస్ కానిస్టేబుల్ రత్నాకర్ తో పాటు తక్షణమే స్పందించిన హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ గోపి, స్టేషన్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



## ఆలేరు నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్న భవానీ రెడ్డి



**ఆత్మకూరు, నవంబర్ 22, మనం న్యూస్ :** ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఖాప్రాయిపపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య తో కలిసి ప్రచార కార్యక్రమంలో ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

### దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు

# అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది





**-పనిచేసే వారికి పట్టం కట్టండి..ఆదమరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ ఆకలి బతుకులే**

**-పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది ఆలోచించండి..ఆగంకాకండి**

**-అధికార దాహంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి..**

**-దమ్ముంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఇక్కడికి రావాలి..**

**-60 ఎండ్లు అవకాశమిస్తే ఏమిచేయని కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు చెప్తున్న వారిని తరిమికొట్టాలి..**

**-బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

**పరకాల, నవంబర్ 22, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని పరకాల పట్టణం 4,16,3,17,18,19,20 వార్డులలో పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముసలమ్మకు అండగా నిలిచి పెద్ద కొడుకైన కేసీఆర్ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలని కొనియాడారు. దేశంలో ఏ సర్వే చేపించిన కేసీఆర్ సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్ర పల్లెళ్లు, పట్టణాలు మొదటి స్థానంలో ఉంటున్నాయని అన్నారు. పరకాలలో ఒక్కసారి పోటీ చేసిన వారు మళ్ళీ నియోజకవర్గంలో కనిపించడం లేదని, ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంలో ఊర్ల పేర్లు తెలవని ప్యారాషుట్ నాయకులు మళ్లీ వచ్చారని, వారు పరకాల ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లడగాలని అన్నారు. అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఆగం కావద్దని, ఆలోచించాలని అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలని కోరారు. ప్రజలు బాగుంటే చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ గృహలక్ష్మి బిల్లులు,రైతుబంధు డబ్బులు,సంక్షేమ పథకాలు ఆపాలని ఎన్నికల కమిషన్ కో లేఖ రాసింది ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజల బాగుండాలనే ఆలోచన కాంగ్రెసోళ్లకు ఉంటే ఎన్నికల కమిషన్ కి లేఖ ఎందుకిచ్చారని ఓట్లకొచ్చిన ఆ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా కట్టిన ఇళ్లకు డబ్బులు చెల్లిస్తామని అన్నారు. ఇక బీజేపీ వాళ్ళేమో మనల్ని నూకలు తినమని అంటున్నారని, మనం పండించిన పంట, మనం సంపాదించిన సంపద మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకే దక్కాలని, బీజేపీ గుజరాతిలకు కాదని, డిల్లీ వాళ్లకు కాదని అన్నారు. 60 ఎండ్లు అధికారం ఇస్తే ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్క సారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు నమ్మి మోసోవద్దని సూచించారు. దమ్ముంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఇక్కడికి రావాలని అన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు ఆ పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. మొదటి ఈవీఎం బాక్స్ లో మూడోవ నెంబర్ మీద కారు గుర్తు నా యొక్క ఫోటో ఉంటుందని అది చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల కేసీఆర్ భీమా, రూ 400 లకే వంట గ్యాస్ సిలెండర్, ఆసరా పెన్షన్లు 5016 కు పెంపు, మహిళలకు ప్రతి నెల 3000 భృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ భూములను ఆక్షలు ఎత్తివేత, అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, రైతుబంధు ఎకరాకు 16000, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ, దివ్యాంగులకు 6016 ల పెన్షన్, ఆరోగ్య శ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు, మైనార్టీ సంక్షేమం మరింత పెంపు, స్వశక్తి మహిళ గ్రూపులకు భవనాలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాల ఏర్పాటు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## దయాకర్ రావు గెలుపునకు ప్రచార జోష్ పెంచిన బిఆర్ఎస్ నాయకులు



**పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ :** నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయన్న గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకులు ఉషమ్మతో ప్రచార జోష్ పెంచారు. మండల కేంద్రంలో బుధవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు తో మండల నాయకులు గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు గ్రామంలో వాడ వాడకు తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో జోష్ పెంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, వార్డు సభ్యులు హనుమంతరావు, యుగేందర్, రమేష్, మధు, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రోడ్ షోలో పాల్గొన్న కొండేటి శ్రీధర్

**-అభివృద్ధిని సంక్షేమ ఫలాలే ప్రధాన ఆయుధంగా రోడ్ షోల నిర్వహణ**



**వర్ధన్నపేట, నవంబర్ 22, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో సార్వత్రిక ఎన్నకలలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామంలో, కట్రియాల గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ, బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఈ నియోజకవర్గానికి ఒక పర్యాయం ఎమ్మెల్యే గా పనిచేసిన రోజులలో నియోజకవర్గ ప్రజలకి చేసిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలను వివరిస్తూ నా తర్వాత నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన అభ్యర్థి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు తప్ప అభివృద్ధి చేసిన పాపన పోలేదని సభ ముఖంగా తెలిపారు. నేను చేసిన అభివృద్ధి సాక్షాదారులతో నిరూపిస్తా నా వద్ద ఉన్నాయి నీవు చేసిన దుర్వినియోగం భూధాంధాలు ప్రతిదీ నీ చిట్టా నవద్ద ఉంది దమ్ముంటే వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ లో ప్రజా క్షేత్రంలో నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఇంకో కాంగ్రెస్ నుంచి వచ్చిన వ్యక్తి ఇక్కడి స్థానికుడు కాదని ఆయనది పక్క రాష్ట్రమని అతని తండ్రి ఇక్కడ ఉద్యోగరీత్యా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారని అతను నేను ఎమ్మెల్యేగా చేస్తానని వస్తే నమ్మకండి అని తెలుపుతూ ముక్కు మొహం తెలియనోడు మనకే సేవ చేస్తాడు అన్నాడు.ఆటగాడు వేటగాడు వస్తున్నారు ఇలాంటి పగటి వేశగాళ్లు ఎందరో వస్తారు వారి మాయమాటలు నమ్మి మోసపోకండి అభివృద్ధి ఎవరు చేస్తారని గుర్తించి అభివృద్ధి చేసిన నన్ను దీవించండి అని సభాముఖంగా మాట్లాడారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు




**పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ :** పాలకుర్తి మండలం లోని లక్ష్మినారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు 20 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరరు వారికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎమ్మెల్యే నరేందర్‌కు మద్దతుగా దళితుల ఏకగ్రీవ తీర్మానం





**-సబ్బండ వర్గాల అభ్యున్నతే నా ధ్యేయం**

**-దళితులకు గొప్పగా చేయూతనందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్**

**-ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్**

**వరంగల్, నవంబర్ 22, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 12 వ డివిజన్ దేశాయిపేట దళిత కాలనీలన్నీ ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా సమావేశం ఏర్పాటు చేసి ముక్తకంఠంతో ఏకగ్రీవ తీర్మానం చేసి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మంచాల జ్యోత్స్న ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై దేశాయిపేట ను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే నరేందర్ కే తమ ఓటు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని దేశాయిపేట ను అద్దంలా మార్చడం జరిగిందని మునుపెన్నడు లేని విధంగా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఇక్కడ ఐదేళ్లు పరిపాలించిన కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గానికి తట్టెడు మట్టి పోయలేదన్నారు. కరోనా కష్టకాలంలో ఇప్పుడు వంచనగిరి పర్వతగిరి నుండి వస్తున్న ఈ కాంగ్రెస్ బిజెపి నాయకులు అప్పుడు ఎక్కడ పోయారని ఎమ్మెల్యే ప్రశ్నించారు ప్రజలకు ఆపద వస్తే కనిపించలేదు వరదలు వచ్చినప్పుడు కనిపించలేదు ప్రజల కష్టసుఖాల్లో ఎక్కడా లేరు మరి ఇప్పుడు ఓట్ల కోసం ఎందుకు వస్తున్నారన్నారు.దేశాయిపేటలో తోళ్ల పరిశ్రమను ఆగం చేసిందే కాంగ్రెస్ ఈ గుండాలను రౌడీలను నమ్మితే ప్రజలు గోసపడతారు, నియోజకవర్గంలోని దళిత కాలనీలన్ని అభివృద్ధి చేయడం జరిగింది నియోజకవర్గంలో నిర్మించిన 22 వందల డబల్ బెడ్ రూమ్ లను పేద ప్రజలకు అందిస్తామని, గృహలక్ష్మి, దళిత బంధు, మైనారిటీ బంధు, బీసీ బంధు ప్రజలందరికీ ఎన్నికల అనంతరం అందిస్తామన్నారు. మన కష్టాల్లో సుఖాల్లో లేని కాంగ్రెస్ బిజెపిని తరిమికొట్టి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి, ఎన్నికల ఇంచార్జ్ ఎలగం శ్రీనివాస్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మంచాల జోస్న, బిఆర్ఎస్ నాయకులు జన్ను దయాకర్, విజయ్ రావు, జన్ను నగేష్, క్రాంతి, సురేష్, మధుకర్, ఉదయ్, యాకుబ్, చిన్న, దేవా, ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు హాజరయ్యారు

# వరంగల్ వెస్ట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హనుమకొండ, నవంబర్ 22, మనం న్యూస్ :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తో 30 డివిజన్, 58 డివిజన్ లలో ప్రచారం అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గంను అభివృద్ధి చేస్తాడన్నారు. నాయిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక అన్ని గారంటీ లను నాయిని ప్రతి కుటుంబానికి అందేలా చూస్తారన్నారు. గడిచిన పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్రలో మిగిలి పోతారు అన్నారు. ప్రతి పథకం రేషన్ కార్డు తో ముడిపడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పది రకాల సరుకులు ఇస్తే కెసిఆర్ ఒక బియ్యం మాత్రమే ఇస్తున్నారన్నారు. పేద వల్ల వచ్చిన టాక్స్ సొమ్ముతో కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు సంపాదించినరు న్నారు. నాయిని రాజేందర్ రెడ్డి పేదల కోసం, జిల్లా ప్రగతి కోసం నిత్యం కష్టపడే నాయకుడు అన్నారు. నాయిని ని భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘణపూర్ నియోజవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి

# కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపిద్దాం

**-కాంగ్రెస్, బీజేపీ మాదిగలకు శాశ్వత శత్రువులు**

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి మాదిగ**




**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 22, మనం న్యూస్ :** ఎమ్మార్పీఎస్ టీఎస్ జనగాం జిల్లా స్టేషన్ గణపుర్ నియోజకవర్గంలో జిల్లా స్టేషన్ ఘణపూర్ ఇన్చార్జి పొడి శెట్టి ప్రతాప్ పోగుల రాకేష్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం లో మాదిగ ఉపకులాల కడియం శ్రీహరి కి మద్దతుఇవ్వడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా మాదిగ యువకుల ప్రాణాలను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో వర్గీకరణ అంటూ మోసం చేసిన బిజెపి పార్టీలను మాదిగ మాదిగో పొక్కులాల ప్రజలు ఒక్క ఓటు కూడా వేయకూడదని మాదిగలకు పిలుపునిచ్చారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి ప్రతినిధుల బృందాన్ని పంపి మాదిగల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకే ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు.స్టేషన్ ఘణపూర్ బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారు తీర్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నామాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 28 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ బిజెపి ఓట్ల కోసం మాదిగలను వాడుకొని మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. గాంధీభవన్ ఆవరణలో మాదిగ బిడ్డలు సురేందర్, దామోదర్, మహేష్ మాదిగలు ఆత్మహత్య చేసుకున్న కాంగ్రెస్ మనసు కరగలేదని అటువంటి పార్టీలు మాదిగలకు శాశ్వత శత్రువు అని వారిని మాదిగలు ఎప్పటికీ నమ్మరని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకే వర్గానికి కొమ్ముకాస్తుందని ఆరోపించారు.బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మాదిగలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. బిజెపి వర్గీకరణ చేయకపోగా దేశంలో దళితులపై దాడులు అత్యాచారులకు గురిచేసిందని ఆరోపించారు మనువాద పార్టీ బిజెపిని ఎప్పటికీ నమ్మొద్దని బిజెపి ప్రభుత్వం మాదిగలకు చేసింది ఏమీ లేదని వారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వర్గీకరణ కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కిందని, ఢిల్లీకి ప్రతినిధి బృందాన్ని పంపి మాది గల డిమాండ్లను గౌరవించాలని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వర్గీకరణ అంశం కనుమరుగవుతుందని బిజెపి వస్తే మాదిగలపై దాడులు అత్యాచారాలు కొనసాగుతా యని అన్నారు టిఆర్ఎస్ పార్టీ గెలిస్తే వర్గీకరణ అంశం ముందుకు వెళ్తుందని కేసీఆర్ మాదిగలకు అండగా నిలుస్తారని వారు అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న మాదిగలకు అభివృద్ధిలోకి రావాలన్నా కెసిఆర్ అండగా నిలవాలని ఆ దిశగా మాదిగలు మాదిగ మేధావులు ఆలోచించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేష్ జిల్లా నాయకులు కానుగంటి సురేష్ యశ్వంత్ మండల అధ్యక్షులు చింతల జయరాజు కొడవటి తిరుపతి ధర విజయ్ కాంత్ పోడిసేటి సురేందర్ గినారపు అనిల్ కుమార్ చితల కుమార్ పాల్గొన్నారు.

# నీలిమ ఆస్పత్రిలో జనగామ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తా





**- నా స్వంత పైసల్ తో వ్యాయామ సామాగ్రీ ఇప్పిస్తా..**
**-ఆరోగ్య సమస్యలు వస్తే నీలిమ ఆస్పత్రిలో ఉచిత వైద్యం చేపిస్తాం**
**-టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ, నవంబర్ 22, మనం ప్రతినిధి :** చదువుతోపాటు శారీరకంగా దృఢంగా ఉండేందుకు యువకుల కోసం సొంత పైసలతో వ్యాయామ సామాగ్రి వితరణ చేస్తానని, జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న హైదరాబాదులోని సినిమా ఆసుపత్రిలో ఉచిత వైద్యం చేపిస్తామని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా తరిగొప్పుల చేర్యాల మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఇంతకుముందు రూ. 200 ఉన్న పింఛన్ రూ. 2 వేలకు చేసిన ఘనత కేసీఆర్ దేనిని, దీంతో అమ్మలక్కల దగ్గర ఇప్పుడిప్పుడు కొన్ని డబ్బులు ఉంటున్నయని, అలాంటి పింఛన్ ను కేసీఆర్ రూ.5 వేలు పెంచబోతున్నారని అన్నారు. - సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ 3 వేల పింఛన్ ఇవ్వబోతున్నారని, వచ్చే నెల నుంచి రూ. 400 కే గ్యాస్ బండ వస్తందని, ఇలా పింఛన్, గ్యాస్ , సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ ఇస్తున్నారని అన్నారు. ఇయ్యాల ఇక్కడున్న దళితులు, అన్నదాతలు, పేద ఆర్థికాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారనీ పేర్కొన్నారు. మనం పథకాలు ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేస్తుంటే ఈ పథకాలను కాపీ కొట్టి కాంగ్రెస్ వాళ్లు పథకాలను కేసీఆర్ అగ్రాస్ పెడుతున్నడు అంటున్నరని ఆరోపణ లు చేయడం సిగ్గు చేటన్నారు. రేషన్ కార్డు పట్టుకుని నీలిమా హాస్పిటల్ కు వెళ్తే పైసా ఖర్చు లేకుండా అక్కడ వైద్యం ఉచితంగా అందిస్తా, అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తానని ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది, ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంది





## స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర

**రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపూర్, పతేషాపూర్, లక్ష్మి తండా, రామచంద్ర గూడెం, శివాజినగర్, కిలాషాపూర్, కాంచనపల్లి, మల్లంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు ప్రజలు నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే, ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ఫామ్ హౌస్కే పరిమితమయ్యాడని మండి పడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నామరూపం లేకుండా చేసే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు.మహిళలంటే చిన్న చూపు గల కడియం శ్రీహరి నియోజక వర్గంలో ఏం మొహం పెట్టుకొని మహిళ లను ఓట్లు అడుగుతారని ఆమె ప్రశ్నించారు. కడియం శ్రీహరి రెండుసార్లు మంత్రి పదవి, ఉప ముఖ్యమంత్రి పదవి, ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి ఇన్నేళ్లలో స్టేషన్ఘన్పూర్ నియోజక వర్గాన్ని ఏం అభివృద్ధి చేశాడో ప్రజలకు జవాబు చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న నినాదంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేసి, 1200 మంది విద్యార్థులు రక్తం చిందించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, బంగారు తెలంగాణ పేరుతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆమె మండిపడ్డారు.ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ పేరుతో నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడు



తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రజలు కర్రు కాచి వాతలు పెట్టే రోజులు ఎంతో దూరంలో లేవని ఆమె అన్నారు.రాబోయే ఎన్నికల్లో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని ఆమె ధీమావ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని ఆమె అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను అదిరించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాసన్ పల్లి లింగాజీ,ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, లింగాల జోగా రెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, జీడి కంటి రాజ్ కుమార్, బోనాసి క్రాంతి కుమార్, నీలం యువరాజ్, అంజిరెడ్డి, పృధ్వి, కొలిపాక మల్లేష్, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్, ఎంపీటీసీలు పేర్ని ఉషా రవి, అల్లిబిల్లి కృష్ణ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్ రావు గెలుపుకు మద్దతు పలికిన ఆంజనేయ భక్తులు



**పాలకుర్తి, నవంబరు 22, మనం న్యూస్ :** మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన శ్రీరామ ఆంజనేయ భజన భక్తులు మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు గెలుపుకు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి,, ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

## నూతన వస్త్ర పుష్పాలంకరణలో పాల్గొన్న ఉషా దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 22, మనం న్యూస్ :** మండలంలోని బమ్మెర గ్రామంలో దేవసాని నరేష్ - విజయల కుమార్తె నేత్ర ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శాఖ మంత్రి సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు బుధవారం పాల్గొని ఆశీర్వదించారు. వారితో మండల వైస్ ఎంపీపీ దార శారద శంకరయ్య, వెంకన్న తదితరులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** మండలోని కోడూరు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ హస్తము గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. డిసెంబర్ 3 న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు. స్టేషన్ ఘనపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా అత్యధిక మెజార్టీని అందిస్తామన్నారు. గ్రామంలో ఓటర్ల నుంచి సానుకూల స్పందన లభిస్తుందన్నారు ప్రతి ఓటరు హస్తం గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చాగంటి అంజయ్య యూత్ అధ్యక్షులు చాగంటి పరుశరాములు మాజీ సర్పంచ్ దుబ్బాక చంద్రయ్య స్థానిక చంద్రయ్య గొరిగే యాదయ్య బండ అనిల్ కర్రే యాదయ్య గొరిగే మధు దాసరి బిక్షపతి దాసరి చంద్రయ్య బండ ఎల్లయ్య ఎండి కాసిం దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కవాని గూడెంలో బిఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 22, మనం న్యూస్ :** కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నక్కవాని గూడెం సర్పంచి ఏలూరి మాధవి భాస్కర్ రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెల స్వామి లు అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలం నక్కవాని గూడెం గ్రామంలో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడపకు తిరుగుతూ తెలంగాణ ఆవిర్భవించక ముందు తెలంగాలనలోని గ్రామాల పరిస్థితి తెలంగాణ ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత జరిగిన అభివృద్ధిని వివరించి ఓటర్లను వూట్టేజాపరిచారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గత కాంగ్రెస్ పాలనలో పది శాతం కూడ జరగలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ అందిస్తున్న పథకాలు గురించి వివరించినట్లు తెలిపారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తే ఈసారి తలపెట్టిన మేనిఫెస్టోతో గ్రామాలు మరింత ఉజ్వళంగా విరాజిల్లుతాయని అన్నారు. ప్రచారంలో వారితో పాటు జక్కుల విజయ్, పంభాల నాగరాజు, బొమ్మిడి డయిలు, మొగుళ్ళ రవి, మొగుళ్ళ జంపి, బోడపట్ల రమేష్, బొట్టు కుమార్, బొట్టు కర్ణాకర్, గుంటిపల్లి బాపు, చెరుకూరి క్రాంతి, ఇంజు బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపవద్దు




**టేకుమట్ల, నవంబర్ 22, మనం న్యూస్ :** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని డ్రైవర్లకు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ హెచ్చరించారు. బుధవారం రోజున టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామ సరిహద్దుల్లో వచ్చే వాహనాలను నిలిపి డ్రైవర్లను మద్యం చెకింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని జరిమానా తోపాటు కఠిన శిక్ష అనుభవించవలసి ఉంటుందని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గట్ల సుధాకర్ తోపాటు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 22, మనం న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ ప్రచారంలో భాగంగా పోచన్న పేట బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది ప్రచారంలో ప్రతి ఓటరు బీసీకి బీసీవై పార్టీకి మద్దతిస్తున్నట్టు చాలా సంతోషం వ్యక్తం చేశారు బీసీ బిడ్డగా నిలబడి ప్రచారం నిర్వహిస్తున్నందుకు మీరు రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా ముందుకు సాగాలని కచ్చితంగా బీసీవై పార్టీకి భారత చైతన్య యువజన పార్టీకి ఓటు వేసి మద్దతు తెలుపుతామని బీసీల తరపు తరపున పోరాడే మొదటి వ్యక్తివి అసెంబ్లీలో పర్వత సతీష్ కుమార్ ఎమ్మెల్యే మొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా అడుగు పెడతారని మా అందరి సహకారం బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీల అందరి ఓటు బీసీవై పార్టీకే ఉంటుందని తెలియపరిచారు.

# ప్రజాదరనే నా గెలుపు : దొంతి



**నర్సంపేట, నవంబర్ 22, మన న్యూస్ :** నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగ ఖానాపూర్ మండలంలోని 20 గ్రామ పంచాయతీలు ప్రచారంలో నియోజవర్గ ప్రజల ప్రజాదారనే నా గెలుపు అని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే ఉద్యోగాలు, నిధులు, నియామకాలు వస్తే ప్రజలు అభివృద్ధి చెందుతారు అనుకుంటే కెసిఆర్ కుటుంబమే అభివృద్ధి చెందినదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక ఉద్యోగ నోటిఫికేషన్ రాక వచ్చిన నోటిఫికేషన్‌ల కు కేసులు పెట్టించి నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా చేశారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నిరుపేదలకు నివాసానికి ఇల్లు కట్టిస్తారని కలలు కంటే ఆ కలలను కన్నీటి నీళ్లతో తుడిచి పెట్టారని అన్నారు. నిరుపేదలకు కెసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తున్నానని చెప్పి సింగిల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వక ఉన్న ఇల్లును కూలగొట్టి రోడ్డు మీద పడేశారని అన్నారు. రైతులకు రుణమాఫీ అంటూ మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని నిండా ముంచాడని రుణమాఫీ చేయక బ్యాంకులో రైతులకు రుణాలు పేరుకు పోయాయని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ప్రజలకు అభివృద్ధి ఏమి చేయలేదని మాయమాటలతో మభ్యపెడుతూ పరిపాలన కొనసాగించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ ,రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమిలేని రైతులకు ఉపాధి హామీ ద్వార రైతుకు ఏడాదికి 12,000 చొప్పున అందివ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే సోనియా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని అన్నారు. పాకాల ఆయకట్టు రైతుల పంటచేలకు వెళ్లే నీటి కాలువల మరమ్మతు చేయించి నీరు అందించే బాధ్యత నాదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు చేస్తామని, ఇంటి స్థలం లేని వారికి స్థలం ఏర్పాటు చేయించి గృహ నిర్మాణం చేయిస్తానని అన్నారు. గృహజ్యోతి 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందిస్తామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల జీవిత భీమాను అందిస్తామని అన్నారు. మహిళలకు వంటగ్యాస్ 500 రూపాయలకే సిలిండర్ అందిస్తామని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతున్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చెప్పిందే అమలు చేస్తదని మాట ఇచ్చి తప్పదని అన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఇందిరమ్మ రాజ్యమును తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల యువజన నాయకుడు ఎలగందుల రాజు తో పాటు సంతోష్, నరేష్, ముస్తఫా, కనకాచారి, ఉపేందర్, శ్రీనివాస్, కోటి, కుమార్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# గిరిజనుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసిన కెసిఆర్






### -సీత తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేస్తా కడియం శ్రీహరి

**చిల్పూర్, నవంబర్ 22, మనం న్యూస్ :** గిరిజనుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుదే నని స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామ శివారు గేమ్యా తండా, దేశాయి తండా, శివారు సీతా తండాలల్లో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తండాలకు విచ్చేసిన కడియం శ్రీహరికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం తనకు రాజకీయ భిక్ష పెట్టిందని, తిరిగి ప్రజా సంక్షేమాలతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే గా మరొక్కసారి గెలిపించాలని ఆయన కోరారు. అంతే కాక సీతా తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీ గా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తండాలల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ద్వారా నివాస గృహాలను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముచ్చట గా మూడో సారి బిఆర్ఎస్ అధికారం లోకి వస్తుందని కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచుతానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం మరొక్కసారి అధికారంలోకి రావాలని అందుకు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రి వర్గంలో వివిధ శాఖలలో మంత్రిగా పనిచేసినప్పుడు నియోజక వర్గాన్ని అంచలంచలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ళాను అన్నారు. అలాంటి ఆదరణ నేడు కూడా చూపెట్టాలని ఆయన కోరారు. తద్వారా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికలప్పుడే గుర్తుకొచ్చే కాంగ్రెస్ బిజెపి పార్టీలకు సరైన గుణపాఠం చెప్పి తరిమికొట్టాలని ఆయన అన్నారు. గత రెండు పర్యాయాలు అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీగా కూడా లేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలో ప్రజల ఆదరణతో అభివృద్ధి పథకాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీకి ఓటేయాలో ప్రజలే ఆలోచించాలని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షల కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. రైతులకు నిరంతరంగా 24 గంటల కరెంటు, మిషన్ కాకతీయ ద్వారా సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, భారీ ప్రాజెక్టులు, రైతుబంధు, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్ల వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని ఆయన అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలను పక్క త్రోవ పట్టించేందుకు ప్రతిపక్షాల పార్టీలు ప్రజలను మభ్యపెడుతున్నారని, అలాంటి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి రాష్ట్ర సుభిక్షంగా ఉండేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్, సర్పంచ్ సోనియా స్వామి, చిల్పూర్ గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చిన్న పెండ్యాల సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య,మాజీ జడ్పీటీసి భూక్యా స్వామి నాయక్ , మండల పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, జనగాం యాదగిరి, గజ్జల దామోదర్, తాళ్లపల్లి ఎర్రోళ్ల రాజకుమార్, నీల రాజు, తాళ్లపల్లి క్రాంతి కుమార్, తాళ్లపల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ బిగ్ షాక్

**-కాంగ్రెస్ గూటికి ఎర్రబెల్లి**

**-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన గండ్ర సత్తన్న**



**మొగుళ్ళపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో బీఆర్ఎస్ ఉద్యమ నేత పున్నం చందర్ రావు నేతృత్వంలో మండలంలోని తెలంగాణ ఉద్యమ నాయకులంతా భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసి మంగళవారం రాత్రి భారీ జన సమీకరణతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం నుండి పనిచేసిన ఆయనకు ఉద్యమకారులకు తగిన స్థాయిలో గుర్తింపు లేకపోవడంతో ఆయన మనస్థాపానికి గురి చెందినట్లు సమాచారం. ఆయన తన అనుచర వర్గంతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన సోనియా గాంధీ నాయకత్వంలో పనిచేయడానికి తాను సిద్ధమై..బహుజనుల ఆశయ సాధన కోసం పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని హామీనిచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు తిప్పారపు సురేందర్



**మొగుళ్లపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు తిప్పారపు సురేందర్, టౌన్ యూత్ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్తన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగురి రాం నరసింహారెడ్డి సమక్షంలో చేరగా గండ్ర సత్యనారాయణ రావు వారిని సాధారంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 56వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఆరూరి సతీమణి



**వరంగల్ టౌన్, నవంబర్ 22, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 56 వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎమ్మెల్యే అరూరి రమేశ్ సతీమణి అరూరి కవిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వర్దన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 56 వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సతీమణి అరూరి కవిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను సిరంగి సునీల్, డివిజన్ ప్రెసిడెంట్ మనీంద్ర, డివిజన్ నాయకులు చింత రమేశ్, చందర్, సందీప్, కళ్యాణ్, అరుణ్, కాలనీవాసులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, నవంబర్ 22, మనం న్యూస్ :** మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు. మండలంలోని పుల్లయ్య బోడు తండాకు చెందిన గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు సుందర్ తండ్రి గుగులోతు దస్రు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్ బుధవారం ఆయన స్వగృహానికి చేరుకొని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేనా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్య నాయక్, బొజేర్వు ఉప సర్పంచ్ కుసుమ సతీష్, నూకల సాంబరాజు, రమేష్ వెంకన్న, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి




**హసన్‌పర్తి, నవంబర్ 22, మనం న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జాగృతి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్ది మహేందర్ అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి భీమారంలోని డివిఆర్ ఫంక్షన్ హాల్ లో కళాశాల యజమాన్యం,విద్యార్థుల ఆధ్వర్యంలో వెల్ కమ్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమానికి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను సకారం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు .విద్యార్థులు చదువుతోపాటు తమకిష్టమైన రంగాలలో ముందుకెళ్లడానికి కళాశాల యజమాన్యం మీకు ఎల్లప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎల్ది రవీందర్, డి శ్రీనివాసరెడ్డి, ఏ సునీల్, రాజు, ప్రిన్సిపాల్ ఎల్ ఉమాపతి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ధర్ల కుమారస్వామి, బోధన , బోధనె తర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపిలకు ఓటేస్తే ఢిల్లీదే పెత్తనం

**-కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ను గెలిపించుకుందాం**



**వరంగల్ టౌన్, నవంబర్ 22, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 43, 44, 45 వ డివిజన్ పరిధిలోని కడిపికొండ అయోధ్య పురం, రాంపేట కుమ్మరిగూడెం ఇందిరమ్మ కాలనీ, భట్టుపల్లి, కొత్తపల్లి, అమ్మవారిపేట, జక్కులొద్దీ, నక్కలపల్లి, లక్ష్మీపురం, అల్లిపురం, పెన్షన్ పూర్, మామూనురు, తిమ్మాపురం గ్రామాలలో బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి పాల్గొన్నారు.

## కడియంను కలిసిన జనగామ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం



**రఘునాథపల్లి, నవంబర్ 22, మనం న్యూస్ :** జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ గారి ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు మాల రాజు, నునేముంతల యాకస్వామి, శివరాత్రి రాజు, సెవెల్లి మధు, బాల మల్లేశం, గువ్వల రవి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు లోక్కుంట్ల సృజన కుమార్, మండల సీనియర్ నాయకులు ఎడ్ల బాలరాజు, యువ నాయకులు ముసిపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో స్వయం పరిపాలన దినోత్సవం



**చెన్నారావుపేట, నవంబర్ 22, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఇంటర్ కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఉపాధ్యాయినీలుగా మారి తరగతి గదులలో తోటి విద్యార్థినిలకు విద్యాబోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారినిగా లక్ష్మీ, జిసిడి ఓగా ఝాన్సీ, మండల విద్యాశాఖ అధికారినిగా స్రవంతి, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ గా రశ్విత లు వ్యవహరించారు. ఈ సందర్భంగా తరగతి గదులలో తోటి విద్యార్థినిలకు అత్యుత్తమ విద్యా బోధన అందించిన విద్యార్థినిలను కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.